www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 4, సెప్టెంబర్ 2024 పేజీలు : 4



## సహాయక చర్యలు ముమ్మరం చేయండి

- కలెక్టర్‌కు సూచించిన ఎంపీ రఘురాం రెడ్డి
- కవిరాజ్ నగర్‌లో పర్యటన

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం:** వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్ కు సూచించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి మంగళ వారం నగరంలోని 47వ డివిజన్ కవిరాజ్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. బురదలోనే ఇంటింటికీ తిరిగి వరద బాధితులను పరామర్శించారు.

2 లో..

## నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

- కిన్నెరసాని ప్రాజెక్ట్ అధికారుల నిర్లక్ష్యంతోనే రైతులకు, ప్రజలకు నష్టం వాటిల్లింది
- ఇసుక మేట వేసి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- ఇండ్లుకోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తాం
- రెండో రోజు అధికారులతో కలిసి పాల్వంచ మున్సిపాలిటీ, గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే కూనంనేని
- ముంపుబాధితులకు భరోసాకల్పిస్తూ ఏజెన్సీ గ్రామాల్లో, మున్సిపాలిటీ వార్డులలో విస్తృత పర్యటన



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ / అక్షరం న్యూస్:** కిన్నెరసాని ప్రాజెక్ట్ అధికారుల ముందస్తు హెచ్చరికలు జారీ చేయకుండా నిర్లక్ష్యం వహించడంతోనే వందలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయని, అనేక ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీళ్లు

మిగతా 2 లో..

## వరద నష్టం వివరాలను పారదర్శకంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): వరద ముంపు ప్రాంతాలలో జరిగిన నష్టం వివరాలను అధికారులుపారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ తెలిపారు. మంగళవారం ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరదలో ప్రజలు కోల్పోయిన అస్థి నష్టం వివరాలను సేకరించడం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ మ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్యతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్నేరు వరద ప్రవాహం ఏ ఏ ప్రాంతాలలో ముంపు గురియైన వివరాలు, ఎంతమేరకు నష్టం వాట్లింది సర్వే చేయడం కోసం మొత్తం 14 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వరద ప్రాంతాల్లో నీరు ఎక్కడ వరకు వచ్చింది ఎంత శాతం నష్టం జరిగింది అనేది ఈ సర్వేలో అంచనా తెలుస్తుంది అన్నారు. అవకతవకలు లేకుండా స్పష్టంగా అధికారులు సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఇళ్లు, ఇళ్లు తిరుగుతూ పూర్తి స్థాయిలో వివరాలు సేకరించాలని చెప్పారు. ఏలాంటి ఒత్తిడి లకు తావుఇవ్వకుండా భాదితుల సమాచారం తీసుకొవాలని తెలిపారు. నిబద్ధత తో పని చేసి ఏ ఒక ఇళ్లు తప్పకుండా తిరుగుతూ నష్టం అంచనాలను పొందుపర్చాలని వివరించారు. సర్వే లో తప్పనిసరిగా నష్టం జరిగిన ఇంటి పోటోను గుర్తింపు గా అధికారులు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు, తదితరులు ఉన్నారు.





## వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రాజ్ ఠాగూర్

ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తెలిపారు . మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ , పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

2లో..

## కార్మికుల సొమ్ము ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెడతారా?




- భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దు
- కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా
- బోర్డును కాపాడుకోవటానికి పోరాటం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్ : కార్మికుల సొమ్ము ఇన్సూరెన్స్ కంపెనీలకు దోసిపెడతారా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ భద్రాద్రికొత్తగూడెంజిల్లా బిల్డింగ్ & అధర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సి ఐ టీ యు ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాను ఉద్దేశించి యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి విజ్ఞప్తిచేశారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి సంక్షేమ బోర్డులో నిధులను

మిగతా2 లో..

## గోదావరి వరదలు పెరుగుతున్నందున కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన ఐటీడీపీఓ






**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 3/ అక్షరం న్యూస్ :** భద్రాచలంలోని గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున వరద ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలోనీ ప్రజలు సమస్యలు తెలియజేయడానికి ఐటీడీఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు 2024 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురి అయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని అలాగే గ్రామాలలోని ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయం భద్రాద్రి కొత్తగూడెం 9392919743, భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444, మరియు 7981219425 వరదల కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

## అమ్మవారి విగ్రహం కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 03 / అక్షరం న్యూస్ :** ఆలయంలో నుంచి అమ్మవారి విగ్రహం ఎత్తుకెళ్లిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం సాయంత్రం నుంచి అమ్మవారి విగ్రహం కనపడకపోవడంతో స్థానికంగా ఈ విషయం కలకలం రేపింది. దీంతో స్థానిక కాంగ్రెస్ నాయకుడు దుద్దు ఆకాష్ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల ప్రకారం.. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్టమైసమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. స్థానికులు గమనించి మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుద్దు ఆకాష్ నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు నిందితులను పట్టుకొని వారిని శిక్షించాలని ఆయన పోలీసులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆలయంలో విగ్రహం ఎలా మాయమవుతుందని ప్రశ్నించారు. ఎవరు విగ్రహాన్ని ఎత్తుకెళ్లారో సాధ్యమైనంత త్వరగా పట్టుకోవాలని పోలీసులను కోరినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు ఆలయ సమీపంలో ఆందోళన చేపట్టారు.

# రూ1,48,200 విలువగల పిడిఎస్ రైస్ స్వాధీనం




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /సెప్టెంబర్.03/ అక్షరం న్యూస్:** రూ.1,48,200 విలువగల పిడిఎస్ రైస్ ను కొత్తగూడెం రెండవ పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం కొత్తగూడెం రెండవ పట్టణ పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరం ఏరియాలో నెహ్రూ బస్తీ లో పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు, రామవరంలోని నెహ్రూ బస్తీ కి చెందిన ఎస్.కె.యాకూబ్ పాషా ఇంటి వద్ద ఏన్కూర్ మండలం, కేసుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పగడాల నరేష్, సిద్దల కాంతారావు, జెర్రిపోతుల హరీష్, మందనపు ఆదర్శ్, కేలోతు సక్రియ మరియు రామవరంకు చెందిన ఎస్కే యాకూబ్ పాషాలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఒక అశోక్ లెలాండ్ ట్రాలీ మరియు ఒక బొలెరో వ్యాన్ మరియు బొలెరో కారుని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్దగల 57 క్వింటాళ్ల బరువు గల 114 పిడిఎస్ రైస్ బ్యాగులను స్వాదీనం చేసుకోగా. వాటి విలువ సుమారుగా రూ.1,48, 200/- ఉంటుంది. పీడియస్ బియ్యన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని కొత్తగూడెం రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ వివరాలను వెల్లడించారు.

# పెద్ద కుర్మపల్లి అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ మాసం

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 03( అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం పెద్ద కుర్మపల్లి అంగన్వాడీ కేంద్రం లో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ గంగాధర ఆధ్వర్యంలో పోషణ మాసం ని మంగళవారం రోజు న నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 3నుండి 6సంవత్సరాల పిల్లలు ప్రి స్కూల్ కార్యక్రమలు కథ లపై తల్లులకు అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ తోట్ల సుజాత , ఆయా లు, తల్లులు పిల్లలు హాజరయినారు.



# చాకుంట అంగన్వాడీ కేంద్రంలలో జరిగిన పోషణ అభియాన్



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 03( అక్షరం న్యూస్ ):**

ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ గంగాధర ఆధ్వర్యంలో సెప్టెంబర్ మాసం మొదటి నుండి 30తేది వరకు జరిగే పోషణ మాసం లో భాగంగా మంగళవారం రోజు చొప్పదండి మండలం చాకుంట లోని ఒకటి, రెండవ అంగన్వాడీ కేంద్రాలలో రీడ్ ఏ థాన్ 2024, ఎవ్రీ థింగ్ అండ్ రీడ్ ప్రోగ్రాం అనే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 3నుండి 6సంవత్సరాల పిల్లలు ప్రి స్కూల్ కార్యక్రమము లు, కథ లపై తల్లులకు అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ శశి కిరణ్మయి,అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, పీ.నర్సమ్మ , ఆయా లు, తల్లులు పిల్లలు హాజరయినారు.

# తెలంగాణలో దయనీయంగా విద్యారంగ స్థితి

**-ఏబీవీపీ చొప్పదండి పట్టణ శాఖ**




**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్ ):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మీడియా సమావేశం ఏర్పాటు చేసినారు.ఆగస్టు 31,సెప్టెంబర్ 1, తేదీలల్లో నల్గొండలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో విద్య రంగ స్థితి గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా చొప్పదండి నగర కార్యదర్శి భీమనతిని వరుణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదని, అధికారం లోకి వచ్చినప్పటి నుండి నియంత పోకడలు పోవడం లేదు, అలాగే గత పాలకులు విద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. పేద మధ్య తరగతుల సంజీవని లాగా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడుచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, గత మూడు సంవత్సరాలుగా 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు పెండింగ్ లో ఉన్న ఈ ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు తీవ్రంగా పరగనిస్తున్నాయని, . రాష్ట్రంలో స్కాలర్షిప్ ద్వారా పదిహేను లక్షల పైగా విద్యార్థులు ఆధారపడి చదువుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతుంది. పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఏబీవీపీ డిమాండ్స్:

1. పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్,ఫీజు మేంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి
2. ప్రభుత్వ విద్యా సంస్థలలో మురుగైన వస్తువులు కల్పిస్తూ విద్య రంగాన్ని బలపృతం చేయాలి
3. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల వ్యాపారాన్ని అరికట్టాలి
4. విద్య శాఖ మంత్రిని నియమించాలి
5. డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ ని, లెక్చరర్ భర్తీ చేయాలి
6. గురుకుల సంక్షేమ హాస్టల్లో పక్క భవనాలు నిర్మించాలి

ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి భీమనాథిని వరుణ్ కుమార్,కార్యకర్తలు టౌన్ వైస్ ప్రెసిడెంట్ బినవేని అజయ్ ,టౌన్ ఎస్ ఎఫ్ డి ఇంచార్జ్ మునిగంటి వెంకటేష్ లు పాల్గొన్నారు.

# రాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ అభియాన్



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 03( అక్షరం న్యూస్ ):** ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ గంగాధర ఆధ్వర్యంలో సెప్టెంబర్ మాసం మొదటి నుండి 30తేది వరకు జరిగే పోషణ మాసం లో భాగంగా మంగళవారం రోజు చొప్పదండి పట్టణం లోని రాంనగర్ అంగన్వాడీ కేంద్రము లో రీడ్ ఏ థాన్ 2024, డ్రాప్ ఎవ్రీ థింగ్ అండ్ రీడ్ ప్రోగ్రాం అనే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ రమాదేవి అంగన్వాడీ టీచర్ డీ. మల్లేశ్వరి, ఆయా లు, తల్లులు, పిల్లలు హాజరయినారు.

# అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ మాసం

**-చొప్పదండిలోని 9,10 అంగన్వాడీ కేంద్రాలలో జరిగిన పోషణ మాసం**



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 03( అక్షరం న్యూస్ ):** ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ గంగాధర ఆధ్వర్యంలో సెప్టెంబర్ మాసం మొదటి నుండి 30తేది వరకు జరిగే పోషణ మాసం లో భాగంగా మంగళవారం రోజు చొప్పదండి 9వ,రాంనగర్ అంగన్వాడీ కేంద్రాలలో రీడ్ ఏ థాన్ అనే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 3నుండి 6సంవత్సరాల పిల్లలు ప్రి స్కూల్ కార్యక్రమలు కథ లపై తల్లులకు అవగాహనా కలిపించారు.

ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి,అంగన్వాడీ టీచర్స్ కోమల, ఆయా లు, తల్లులు పిల్లలు హాజరయినారు.

# వరదబాధితులకు ఒకరోజు వేతన విరాళం

**- టిటియు జిల్లాఅధ్యక్షుడు ఎండి: ముజీబుద్దిన్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 3/అక్షరంన్యూస్:**

వరదబాధితులసహాయార్థం ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందజేయ నున్నట్లు టీజేఇజెఎసి సభ్యుడు టి టి యు జిల్లా అధ్యక్షుడు ఎండి ముజీబుద్దీన్ తెలి పారు ఈ సందర్భంగాఆయనమాట్లాడు తూ ఇటీవల రాష్ట్రంలో ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న వర్షాలకునిరాశ్రయులైన బా ధితులసహాయార్థంతమ వంతు సహా యంగా టి జి ఇ జేఏసీ మూలవేతనంలో ఒకరోజు వేతనాన్ని దాదాపు 130 కోట్లు సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధికి అందజే యాలని తీర్మానం చేసిన పత్రాన్ని మంగ ళవారం మీడియా ప్రతినిధులకు అందజే శారని తెలిపారు.

## మోడల్ బాలికలవసతిగృహంఆకస్మిక తనిఖీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 3/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మోడల్ బాలికల వసతి గృహాన్ని ఎల్లారెడ్డి ఆర్డిఓ మన్నే ప్రభాకర్ మంగళవారం ఆకస్మి క తనిఖీ నిర్వహించారు ఈసందర్భంగా ఆ యన హాస్టల్ వంటగదిని వసతి గృహ పరి సరాలను పరిశీలించారు మెనూప్రకారం వి ద్యార్థులకుభోజనాన్నిఅందించాలని సిబ్బం దిని ఆదేశించారు వర్షాలనేపథ్యంలో విద్యా ర్థులుసీజనల్ వ్యాధులబారిన పడకుండా తగినజాగ్రత్తలుతీసుకోవాలని పరిసరాల లో నీరునిలవలేకుండా ఉండేట్లుచూసుకొ నిపరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవా లని సిబ్బందికి సూచించారు టాయిలెట్ బాత్రూంలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారుఈ కార్యక్రమం లో ఎంపీఓ ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు.

## గణేష్ మండపాలనిర్వాహకులతో సమావేశం

**- ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ:బొజ్జ మహేష్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 3/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి మండల పరిధిలో ని గణేష్ మండపాల నిర్వహకులతో ఈనె ల 5న ఉదయం10 గంటలకు పట్టణ కేం ద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హా ల్ లో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎల్లా రెడ్డి పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు ఇట్టి సమావేశంలో గణేష్ ఉత్సవాలు ప్ర శాంతంగా జరుపుకొనుటకు తగు సూచన లు సలహాలు ఇచ్చి దిశానిర్దేశం చేస్తామ న్నారు కావున ఎల్లారెడ్డి మండల పరిధిలో ని గణేష్ మండప నిర్వాహకులందరూ త ప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

## దొంగతనం కేసులో ఐదు నెలల జైలు శిక్ష

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి ప్లాంట్ లో స్క్రాప్ దొంగిలించిన క్రషర్ నగర్ కు చెందిన వినోద్ కు ఐదు నెలల 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ గోదావరిఖని కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. 2019 అక్టోబర్ 13న ఎన్టిపిసి కాంపౌండ్ వాల్ దూకి ప్లాంట్ లోకి చొరబడి పైపులు మరియు ఇనుమును దొంగలించగా సిఐఎస్ఎఫ్ ఎస్ఐ అమిత్ కుమార్ బృందం నిందితుడిని పట్టుకొని ఎన్ టి పి స పోలీస్ వారికి అప్పజెప్పి దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ఐ శంకరయ్య కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రస్తుత ఎస్సై సతీష్ సాక్షులను పి పి ద్వారా ప్రవేశపెట్టగా న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టటకు సహకరించిన కోర్టు హెడ్ కానిస్టేబుల్ టి. ఓంకార్, కోర్ట్ కానిస్టేబుల్ బుర్ర శ్రీనివాస్ మరియు హోంగార్డ్ పూరెల్ల శ్రీనివాస్ లను రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , ప్రత్యేకంగా అభినందించారు

## రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మహా అభియాన్



**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం లోని రాగంపేట అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం రోజున పోషణ్ మహా అభియాన్ నిర్వహించారు. దీనికి గాను పిల్లలు కథలు ఆటలు పాటలు చుట్టాలు వచ్చారు అనే కథను పిల్లలచే చెప్పించారు.పిల్లల తల్లిదండ్రులు, మదర్స్ కమిటీ సభ్యులు హాజరైనారు పిల్లలకు వయసుకు తగిన బరువు వయసుకు దగ్గ ఎత్తు ఎత్తుకు తగ్గ బరువు తల్లిదండ్రులకు తెలియపరచారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ బీ. సరోజన, పిల్లలు, తల్లిదండ్రులు రవళి,లావణ్య,జోష్న, లక్ష్మి, కళ మౌనిక,నజీమా, లక్ష్మి, కావ్య, అక్షర, అనసూర్య,విజయ, లత,శారద,శిరీష తదితరులు పాల్గొన్నారు.